




# కరపత్రం

SINCE 2014

శనివారం ఆగస్ట్ 23 2025 | సంపుటి :0 | సంచిక :308 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు






## దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

## బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించ గలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు.

అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని..

ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం



**బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన**

**ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం**

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. పేజి 2లో ▶

## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

**బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం**

**నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు**



2లో

## సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్: భట్టి విక్రమార్క



- విద్య, ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికం, సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించవచ్చు.
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నారు, ఇందులో 2,600 మంది విద్యార్థులు చదువుకోవచ్చు.

2లో..

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

**బిజెపి అంటే ఎందుకంత భయం**

**ప్రభుత్వంపై బండి విమర్శ**



2లో..

## భారీ వర్షాల వల్లే కాళేశ్వరం కుంగిందని కేసీఆర్ అనడం విడ్డూరం: మంత్రి వివేక్




మంచిర్యాల: భారీ వర్షాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో కేసు వేయడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి వివేక్. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలనికేసీఆర్, హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించడంపై స్పందించారు మంత్రి వివేక్. శుక్రవారం (ఆగస్ట్ 22) మందమర్రి B1 గెస్ట్ హౌస్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లు పెట్టికట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు. పేజి 2లో ▶

## 25న తెలంగాణ కేబినెట్ భేటీ..

**స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశం**





హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది.
శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది.

# ఆరు నెలల్లో బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా

## -మంత్రి దామోదర్ రాజనర్సింహ







**కరపత్రం ప్రతినిధి అందోలు**

ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్యతో కలిసి అందోల్ నియోజకవర్గ మునిపల్లి మండల,పరిధిలోని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు. వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు.

రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి:

మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలోని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి.

**- 2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో ఆదనపు తరగతి గదులు మరియు ప్రహారీ గోడ నిర్మాణం.**
**- 43 లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు**
**- 98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం**
**- 1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.**
**- 34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు**
**- 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం**
**- 1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం.**
**- 57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు,**
**- 37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం**
**- 42 కోట్లతో తాటిపల్లి-మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం,**

- 17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్

### సమావేశల్లో చర్చించకుండా కాలయాపన
### వెంకయ్య నాయుడు పోటీ చేసినప్పుడు తెలుగు ప్రైడ్ గుర్తుకు రాలేదా
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు గురువారంతో ముగిసినట్లు- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్ధి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటు-న్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# చిమ్మ చీకట్లు అలముకోవడమే మహానగరమా?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు.

ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్ట్‌లకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# సీపీఐ తెలంగాణ కార్యదర్శిగా మరోసారి కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్: సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు. కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు.

కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.

# రాత్రంతా తరగతి గదిలోనే రెండో తరగతి విద్యార్థిని.. హెడ్‌మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు!



భువనేశ్వర్: పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతో రెండో తరగతి చదువుతున్న ఓ బాలిక రాత్రంతా తరగతిలోనే ఉండిపోయింది. ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్.. పాఠశాల హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేశారు. ఈ ఘటన ఒడిశాలోని కియోంఝర్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..

అంజార్ గ్రామానికి చెందిన బాలిక గురువారం స్థానిక పాఠశాలకు వెళ్లింది. బెంచిపైనే నిద్రపోయిన బాలిక సమయం ముగిసినా గదిలోనే ఉండిపోయింది. ఆమెను గమనించని పాఠశాల సిబ్బంది.. గది బయట నుంచి తాళం వేసుకొని వెళ్లిపోయారు. బాలిక ఇంటికి రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై స్థానికుల సహాయంతో గ్రామంలో వెతికారు. ఎంతకీ కనిపించకపోవడంతో శుక్రవారం తెల్లవారుజామున పాఠశాలకు వెళ్లారు.అక్కడ బాలిక తల కిటికీ గ్రిల్స్ మధ్య ఇరుక్కొని ఉండటం, సాయం కోసం అరుస్తుండటం గమనించారు. వెంటనే కిటికీ గ్రిల్స్‌ను తొలగించి బాలికను కాపాడి ఆస్పత్రికి తరలించారు. రాత్రంతా గదిలో ఉన్న బాలిక కిటికీ నుంచి బయటకు వచ్చేందుకు యత్నించగా.. గ్రిల్స్ మధ్యలో తల ఇరుక్కుపోయింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విశాల్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల హెడ్ మాస్టర్ గౌరహరి మహంతాను సస్పెండ్ చేశారు.

# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్‌ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు."సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం." అని భట్టి విక్రమార్క తెలిపారు.

# భారీ వర్షాల వల్లే కాళేశ్వరం కుంగిందని కేసీఆర్ అనడం విడ్డూరం: మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయిన విషయంలో బీఆర్ఎస్ లీడర్లపైనే చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగింది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును బాంబులతో కూల్చారని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్న లక్ష కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందన్నారు. ఐదేళ్ల నుంచి కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా పంటలు మునిగిపోతుంటే గత బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎకరాకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇప్పించానని తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు గత ఏడాదిలాగే ఇప్పుడు నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రలకు యూరియా పంపిణీ చేసేది కేంద్ర ప్రభ్వుమని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై అకారణంగా ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ లీడర్లు గల్లీలో కాదు.. ఢిల్లీలో యూరియా కోసం ధర్నాలు చేయాలని సూచించారు. యూరియా విషయంలో కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణకు రావాలసిన కోటాపై నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ యూరియా కోసం సంబంధిత కేంద్రమంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చారని చెప్పారు. యూరియా కొరత సృష్టిస్తుంది బీఆర్ఎస్ నేతలేనని.. యూరియా కొరత సృష్టించేందుకు పరిమితికి మించి కొనుగోలు చేసి కృత్రిమ కొరతను సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ క్రియాశీలకంగా పని చేస్తున్నారని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఓటు చోరీపై తెలంగాణలో కూడా ఆందోళన చేస్తామని తెలిపారు. ఓట్ల చోరీకి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు: అమిత్ షా

తిరువనంతపురం: తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు."జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు.

# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి

**- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 22:** పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. జులై నెల నేర సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయని, ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలని, ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్ములనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేశారు. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ రూ.77,63,420, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేశారు. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ రూ.1669675. ఈ కేసులలో నిందితులను పట్టుకొవడంలో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ క్యాష్ రివార్డ్ అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు సీఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

## చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు పండ్లు పంపిణీ





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 22** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాల జమ్మికుంటలో చిరంజీవి అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేక్ కట్ చేస్తూ పిల్లలకు పనులు పంపిణీ చేయడం జరిగింది ఇంకా భవిష్యత్తులో చిరంజీవి ఇంకా ఎన్నో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అభిమానులుగా మేము ఎప్పుడు మీ తోడు ఉంటామని పర్లపల్లి రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల నాయకులు కొత్తగట్టు శ్రీనివాస్ వేల్పుల శ్రీకాంత్ గాజుల సంపత్ నాగులపల్లి రమేష్ సముద్రాల సంపత్ గోపాల్ కొత్తగట్టు భాస్కర్ పర్లపల్లి రమేష్ రాజు పులియాల వినోద్ మరి సుమారు 100 మంది అభిమానులు పాల్గొన్నారు

## డిగ్రీ విద్యార్థులకు వ్యాస రచన పోటీ

### - మెటుపల్లి సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే నెల 10 వ తేదీన "సత్యసాయి సేవా సమితి" ఆధ్వర్యంలో "వ్యాసరచన" పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలను విజయవంతం చేయాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కే.వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు.మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ,సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియంలలో "భవిష్యత్తు కోసం ప్రస్తుతం మనం ఏమి చేయాలి.."ది ఫ్యూచర్ డిపెండ్స్ అపాన్ వాట్ వి డు ఇన్ ద ప్రెజెంట్" అన్న శీర్షికపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలు ఉదయం 11 గంటల నుంచి 11.45 నిమిషాల వరకు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ - కళాశాల విద్య కమీషనర్ శ్రీమతి శ్రీ ఏ.దేవసేన మరియు సీసీఈ జాయింట్ డైరెక్టర్ ఆచార్య డీ ఎస్ ఆర్ రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు ఈ బహుమతులను ప్రదానం చేస్తున్నారని ఆయన వివరించారు.

మానవ విలువలను పెంచడం కోసమే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొంటూ "సత్య సాయి సేవా సమితి" స్పష్టంగా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.

ఈ పోటీలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.

ఇతర సమాచారం కోసం 98493 94561 నెంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కళాశాల కామర్స్ హెచ్.ఓ.డి ఏ.మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, దశరథం, బోధనేతర సిబ్బంది లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, లింగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22** నగర కాంగ్రెస్ సమాయత్త సమావేశం.ఈ నెల 24 న చొప్పదండి నియోజకవర్గం లో జరిగే జనహిత పాద యాత్ర , 25 న శ్రమదానం కార్యక్రమాల ను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సమాయత్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి జిల్లా మంత్రులు,శాసన సభ్యులు , ముఖ్యనాయకులు పాల్గొనే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజక వర్గంలో మొదటి దఫా పాదయాత్ర జరుగుతుందని ఈ పాదయాత్రలో నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ నెల 24 న గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగుతుందని 25 న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం ఉంటుందని ఈ రెండు రోజులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని ఇది మంచి అవకాశంగా భావించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్,సీనియర్ నాయకులు సమద్ నవాబ్,చర్ల పద్మ దన్న సింగ్ డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

**- డాక్టర్ చందు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓలి**



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 22** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ కృష్ణ కాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్,మోహన్ రెడ్డి హెల్త్ హెడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి,దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్,ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం రాధా మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై పిలిపిస్తే అరెస్టులా..

**- బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్**



**కరపత్రం ప్రతినిధి(ఎన్టీపీసీ) జ్యోతినగర్ ఆగస్టు 22:** భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా తెల్లవారుజామున 6 గంటలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు నిరసిస్తూ బిజెపి నాయకులు సోమారపు లావణ్య మాట్లాడుతూ సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్కు వెళుతున్నారని, తెలుసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షాకాలంలో చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు లాగా నీరు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయని, రోడ్లు తెలంగాణ వ్యాప్తంగా గుంతల మయంగా మారి వాహనదారులకు పాదాచారులకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా హక్కులను దుర్వినియోగం చేయడం ప్రజల అవసరాలు అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లేకపోవడం సరైన ప్రణాళిక లేకపోవడం నిధులను విడుదల చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పాతబడిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించకపోవడం వల్ల మురుగునీరు రోడ్ల పైన ఇళ్ల దగ్గర నిలిచిపోయి ప్రజలు అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని, ఇప్పుడైనా ప్రభుత్వము అధికారులు కలిసి డ్రైనేజీ వ్యవస్థను నాలా వ్యవస్థను గుంతల మయం అయిన రోడ్లను వెంటనే పూర్తి చేసి ప్రజల బాగోగులను తెలుసుకొని సమస్యను పరిష్కరించాలి, కానీ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను అరెస్టులు చేసినంతమాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం ఆగస్ట్ 23 2025

## విధుల్లో కంటి చూపు కోల్పోయిన హెూం గార్డుకి ఆర్థిక సాయం




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22**
విధి నిర్వహణలో అనారోగ్యానికి గురైన ఓ హెూం గార్డుకి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మానవత్వంతో అండగా నిలిచారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు శివకుమార్, హై బీపీ కారణంగా కంటి చూపు కోల్పోయారు. శివకుమార్ కంటి చూపును తిరిగి తీసుకురావడానికి కరీంనగర్‌లో చికిత్స చేసినా నయం కాలేదు. దీనితో మెరుగైన వైద్యం కోసం అతడిని హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అశోక్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1.5 లక్షల ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ అందించారు.కమిషనర్ చొరవతో హెూమ్ గార్డు శివకుమార్ కు మెరుగైన వైద్యం లభించింది. ప్రస్తుతం ఆయన కంటి చూపు పూర్తిగా తిరిగి వచ్చి ఈరోజే తిరిగి విధుల్లో చేరాడు. హెూం గార్డుకి అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్న కమిషనర్‌ను, శివకుమార్ కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీసు కుటుంబంలో ఎవరికి ఇబ్బంది వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు..



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ భాగ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని , ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని , తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన, రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ , ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని , హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లాఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహెూన్నత వ్యక్తిగా నిలిచిపోయారని , ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు, కృషి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. షోయబుల్లాఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్, ఫసి, ఫయాజ్ చిస్తి, ఆఫ్ నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి కృషి సమాజానికి అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయి .

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22**
గొప్ప దేశభక్తుడు సేవాకర్త ప్రజానాయకుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన కృషి, సమాజానికి అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆర్బివిఆర్ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి ,ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ముందుగల ఆయన విగ్రహానికి 156వ జయంతి సందర్భంగా పూలదండలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నరహరి జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి స్వాతంత్ర సమరయోధుడిగా హైదరాబాద్ మొట్టమొదటి కోత్వాల్ గా ప్రజల కోసం పనిచేసిన నేతగా తన జీవితాన్ని దేశం ప్రజల సేవలో అంకితం చేశారని అన్నారు .ఆయన చేసిన సేవలు ముఖ్యంగా విద్యారంగంలో తెలుగు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని నరహరి జగ్గారెడ్డి అన్నారు. ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా మందిరాలను స్థాపించడం విద్యా బోధనలను ప్రజల దగ్గరకు తీసుకు రావడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని బండ గోపాల్ రెడ్డి అన్నారు. ఆయన తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ప్రజల సంక్షేమం కోసం ఆరాటపడ్డారని గోపాల్ రెడ్డి అన్నారు. ఆయన జయంతిని జరుపుకోవడం ఆయన ఆశయాలను నిలబెట్టడానికి మనం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు. ఆయన చూపించిన మార్గంలో అడుగులు వేయడానికి



సిద్ధపడాలని గోపాల్ రెడ్డి సూచించారు. తెలంగాణ వైతాళికుడు రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి 156వ జయంతి ఉత్సవాలను ఆర్బివిఆర్ఆర్ బీఇడీ కళాశాలలో సైతం శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపికైన పేద రెడ్డి విద్యార్థులకు ఉపకార వేతనాలు రూపాయలు ఒక్కొక్కరికి 10వేల చొప్పున పంపిణీ చేశారు . ఈ ఉపకారవేతనాలను ఆర్ బి వి ఆర్ ఆర్ విజ్ఞాన పరిషత్ తరుపున 15 మంది ఇంటర్మీడియట్ ఎంసెట్, నీట్ ,జెఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలను అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి ప్రధాన కార్యదర్శి, బండ గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వరరెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి ,కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దాసరి రాంరెడ్డి, దారం జగన్నాథరెడ్డి, దావ భాస్కర్ రెడ్డి ,చింతల శ్రీనివాసరెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి , చింతిరెడ్డి రమణారెడ్డి, గుజ్జుల రేష్మపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విధ్యా సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. రాజా బహద్దూర్ వెంకట రామా రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గా రెడ్డి , కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి ,కోశాధికారి కాసర్ల మధూకర్ రెడ్డి , పెంద్యాల కేశవ రెడ్డి, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కాంతాల సత్యనారాయణ రెడ్డి ,ప్రజాశక్తి దినపత్రిక ఎడిటర్ జాలి శ్రీనివాస్ రెడ్డి ,బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల సుదర్శన్ రెడ్డి, రెడ్డి,ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి , సంయుక్త కార్యదర్శులు దాసరి రాం రెడ్డి, , ధ్యావ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, , నల్ల కొండల్ రెడ్డి, చింతిరెడ్డి రమణ రెడ్డి, గుజ్జుల రేష్మ , రెడ్డి సంఘం నాయకులు పంచ సుదర్శన్ రెడ్డి సంది తిరుపతిరెడ్డి గోగూరి బాపురెడ్డి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి గవ్వ వంశీధర్ రెడ్డి ధన్యాకుల శ్రీనివాస్ రెడ్డి బిరెడ్డి కర్ణాకర్ రెడ్డి గుండాటి శ్రీనివాస్ రెడ్డి నరహరి లక్ష్మారెడ్డి దామెర మహేందర్రెడ్డి కేతిరెడ్డి అంజిరెడ్డి ఓరుగంటి సంతోష్ రెడ్డి రవీందర్ రెడ్డి కోసున వేణుగోపాల్ రెడ్డి మ్యాక మునిందర్ రెడ్డి వేముల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి .



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22**
జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాజన్న జిల్లా అధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మొగుళ్ళ జయంత్ అండర్-16 జూనియర్స్ విభాగంలో 600మీటర్స్ పరుగు పందెంలో జిల్లాస్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ నెల 30, 31 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-16 జూనియర్స్ విభాగంలో 600మీటర్స్ పరుగు పందెంలో జయంత్ పాల్గొననున్నాడు. ఈ పోటీలకు ఎంపికైన జయంత్ ను పాఠశాల చైర్మన్ డాఎం ఈ ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత , వ్యాయామ ఉపాధ్యాయుడు యస్.రాజు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్టు




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 22:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోనీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ, మురుకు నీటి సమస్య, చెత్త చెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు తెలంగాణ సెక్రటరేట్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా రామగుండం నియోజకవర్గం జనగామ మండలంలోని బిజెపి నాయకులను గోదావరిఖని 1టౌన్ పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేందని ఆయన ప్రశ్నించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఏ ఊరికి వెళ్ళినా జనం తిరగబడుతున్నారని 6 గ్యారంటీలు ఏమయ్యాయి అని నిడదీస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించలేదంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. అరెస్టు చేయబడిన వారిలో జనగామ మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య, ఎస్సీ, మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాసు, బూడిద హర్ష ఉన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు.

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ భాగ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని , ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని , తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన,



రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ , ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని , హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లాఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహెూన్నత వ్యక్తిగా నిలిచిపోయారని , ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు, కృషి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. షోయబుల్లాఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్, ఫసి, ఫయాజ్ చిస్తి, ఆఫ్ నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు

## రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
శుక్రవారం తూప్రాన్ పరిధిలోని వెంకట రత్నాపూర్ గ్రామంలో నానో యూరియా వాడకం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని స్వయంగా నానో యూరియా గొప్పతనాన్ని వివరిస్తూ కలెక్టర్ స్వయంగా వరి పొలానికి నానో యూరియా పిచికారి చేస్తూ అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో తో పర్యవరణ పరిరక్షణ తోపాటు పోషక విలువల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని నేలకు, పంట కు మేలు జరుగుతుందన్నారు రైతుల్లో చైతన్యం రావాలి అని వివరించారు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని...



పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పవన్‌తో అటవీ సిబ్బంది భేటీ

**కరపత్రం ప్రతినిధి అమరావతి,ఆగస్ట్22**
శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్థరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీ-డీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు.